మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం | 10 | ఆగష్టు | 2023 | పేజీలు : 6



## మంత్రిని కలిసిన చర్లగూడెం భూ నిర్వాసితులు



**మర్రిగూడ,ఆగస్టు 09,మనం న్యూస్:** మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్ లో ముంపునకు గురయ్యే చర్లగూడెం భూ నిర్వాసితులు తమకు పునరావాస ఇండ్ల స్థలాలు ,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాని వాళ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని,అలాగే మత్స సంపద పై హక్కులు కల్పించాలని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డిని హైదరాబాద్ లోని మినిస్టర్ హెడ్ క్వాటర్ లో వారి నివాసానికి వెళ్లి కలిశారు.చర్లగూడ ముంపు గ్రామస్తులకు ఉపాధి ,2013 భూ సేకరణ చట్టం ప్రకారం మత్స్య సంపదపై భూ నిర్వాసితులకు వర్తింప చేస్తానని, వారం పది రోజుల్లో పునరావాస ఇంటి స్థలాన్ని సంబంధిత అధికారులతో మాట్లాడతానని మంత్రి జగదీశ్ రెడ్డి వెల్లడించినట్లు భూనిర్వాసితులు తెలిపారు.మంత్రి ని కలిసినవారిలో వల్లపుదాస్ కేశవులు గౌడ్, సంకబుడ్డి శ్రీనివాస్ యాదవ్ తొడేటి వెంకన్న, ఎరుకల శేఖర్ గౌడ్ శంకరయ్య ,ముంత నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారుల గణను సేకరించాలి : కలెక్టర్



**సూర్యాపేట ఆగస్టు 09 మనం ప్రతినిధిః** జాతీయ స్థాయిలో 11వ వ్యవసాయ గణనలో భాగంగా వ్యవసాయ అధికారులు, ప్లానింగ్ అధికారులు వ్యవసాయ గణనను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి డిప్యూటి డైరెక్టర్ శివకూమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...... వవ్యసాయ విస్తరణ అధికారులు జిల్లాలోని అన్ని గ్రామాలలో చిన్నకారు, పెద్దకారు రైతుల, సాగు విస్తీర్ణం, పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సేకరణ చేపట్టాలని అన్నారు. భూముల వివరాలను నమోదు చేసే సమయంలో పట్టణాలకు సమీపంలో ఉన్న మండలాలలో అక్కడ వ్యవసాయేతర భూములను పరిశీలించాలని, వ్యవసాయ భూములనే నమోదు చేయాలనిసూచించారు. వ్యవసాయ గణనలలో సేకరించే వివరాలన్నింటిని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. వ్యవసాయ గణన కమిటీ చైర్మన్‌గా కలెక్టర్ వ్యవహరించనున్నారని, సిపిఓ కన్వీనర్, మెంబర్లుగా వ్యవసాయ అధికారి, హర్టికల్చర్ అధికారి, ఎల్డీం వ్యవహరిస్తారని తెలిపారు. మొదటి దశలో కమతాలు, రెండో దశలో పంటల వివరాలు, నీటి పారుదల వివరాలను సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. మూడవ దశలో ఎరువుల క్రిమి సంహారక మందుల వాడకం వ్యవసాయ పరికరాలకు సంబంధించిన సమాచారం సేకరించబడుతుందన్నారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీం సిహెచ్ బాపూజీ, పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, హర్టీకల్చర్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టేంట్ శ్యామ్, శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 9 (మనం న్యూస్):** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలుపరుస్తూ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్ సమావేశమందిరంలో తెలంగాణకు హరితహారం, దశాబ్ది సంపద వనాలు, ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ సర్వేక్షణ్, కొత్త గ్రామ పంచాయితీ భవనాల పనులు, తదితర కార్యక్రమాలపై జరిగిన సమావేశంలో ఆయన సమీక్షిస్తూ తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద జిల్లాలో 21 లక్షల 88 వేల మొక్కలు నాటే కార్యక్రమంలో ఇప్పటి వరకు 16 లక్షల 59 వేల మొక్కలు నాటడం జరిగిందని, వాటిలో 13 లక్షల 77 వేల మొక్కలకు జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. హరితహారం కార్యక్రమంలో 13 వివిధ శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని మండల ఇన్చార్జి అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్క బతకాలని, వాటి సంరక్షణకు క్షేత్ర పరిశీలన చేయాలని ఆదేశించారు. ఎవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్లలో పెద్ద మొక్కలు నాటాలని, చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి కొత్త మొక్కలను నాటాలని, పల్లె ప్రకృతి వనాలలో పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఖాళీల మధ్య ఏర్పడిన గ్యాపులలో పెద్ద మొక్కలు నాటాలని, అలాగే లేఅవుట్ స్థలాలో ఖచ్చితంగా పెద్ద మొక్కలతో ప్లాంటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంపద వనాలు కార్యక్రమం క్రింద జిల్లాలో 5 బ్లాకులు, 13 (లీనియర్) కాలువ గట్ల పైన స్థలాలు గుర్తింపు, ఎస్టిమేషన్ పనులు పూర్తి అయినందున గుంతలు త్వరితగతిన తీయించి మొక్కలు నాటడం పూర్తి చేయాలని, 5 బ్లాకులలో ఫెన్సింగ్, గేట్, ఆర్చీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉద్యానవన పంటల పోత్సాహకంలో భాగంగా జిల్లాలో 1410 ఎకరాలకు గాను వెయ్యి ఎకరాలు గుర్తించడం జరిగిందని, మిగతా భూమి లక్ష్యాన్ని మండల అభివృద్ధి అధికారులు గుర్తించాలని, డ్రిప్ సౌకర్యం కోసం పోర్టల్ లో అప్లోడ్ పనులు వెంటనే చేయాలని తెలిపారు. ఉపాధి హామీ కింద తెలంగాణకు హరితహారం పనులు సకాలంలో పూర్తి చేయడానికి గాను ప్రతి గ్రామ పంచాయితీలో 30 మంది కూలీల ద్వారా ప్లాంటేషన్ పూర్తి చేయాలని, తద్వారా కూలీలకు సగటు వేతనం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో 113 కొత్త

## ఎన్ హెచ్ 65 ఏర్పాటై 11 సమస్యలు పరిష్కరించలేదుః ఎంపి బడుగుల



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 09 మనం న్యూస్ః** ఎనహెచ్ 65ను ఏర్పాటు చేసి 11 ఏండ్లు గడుస్తున్న ఆ రోడ్డుకు ఇరువైపుల ఉన్న గ్రామాల వెంట సర్వీస్ రోడ్లు, డ్రైనేజీలు, అండర్ పాస్‌లు ఇప్పటికి మంజురుకాలేదని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ..... ఉమ్మడి నల్లగొండజిల్లాలోని మల్కాపూర్ నుండి రామాపురం వరకు సూమారు 150 కిలోమీటర్ల మేర 65వ జాతీయ రహదారి ఉందని, కొన్ని చోట్ల అండర్‌పాసులు, డ్రైనేజీలు, సర్వీస్ రోడ్లు మంజురు అయిన ఇప్పటికి పనులు మంజురు కాలేదని, ప్రమాదాలు జరుగకుండా ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా, ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి 4 లైన్ల రోడ్లను, 6 లైన్ రోడ్లుగా విస్తరించాలని మంత్రిని కోరటం జరిగిందని, రాష్ట్ర రహదారులైన కొండమల్లేపల్లి, నల్లగొండ, హైదారాబాద్, నాగార్జున సాగర్ రోడ్లను నల్లగొండ నందు ఉన్న ఎన్‌హెచ్167, 565 రహదారుల మధ్య భారత్ మాల స్కీమ్‌లో భాగంగా అనుసంధానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటుగా ఎన్‌హచ్ 167 రోడ్డులోని సీతారామ్‌పురం, చిలుకూర్, ముకుందాపురం, నేరేడు చర్ల, అప్పన్నపేట గ్రామ రహదారులను 4 లైన్‌లుగా మంజురు చేయాలని కోరారు. పోలీసులు గుర్తించిన బ్లాక్ స్పాట్‌లను ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# 7వ రోజుకు గడప గడపకు కాంగ్రెస్

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 09 మనం న్యూస్:** గడప గడపకు కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ కార్యక్రమం పట్టణంలోని 43వ వార్డులో కౌన్సిలర్ నామ అరుణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పాల్గొని మాట్లడారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నిర్లక్ష్యంతో 43వ వార్డును దత్తత తీసుకుని అభివృద్ధి పరుస్తానని, చెప్పి మురికి కూపంగా మారిందని విమర్శించారు. కనీసం మురుగు కాలువలో పూడిక మట్టి తీసిన నాధుడు లేడన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల సిఎం కేసిఆర్ పాలనలో అర్హులందరికి రేషన్ కార్డులు లేవని, డబుల్ బెడ్ రూమ్‌లను ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో ఉద్యోగాల భర్తీ జరిగేదని, కానీ సిఎం కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం ఒక డీఎస్సీ వేయలేదన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని హామి ఇచ్చి నేరవేర్చలేదని పేర్కొనలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని హామి



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏడ్ల గంగాభవాని, నాయకులు పెద్దిరెడ్డి రాజా, శనగాని రాంబాబు, నామ ప్రవీణ్, రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

# టిపియుఎస్ ధర్నాను విజయవంతం చేయండి

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 09 మనం న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి యామ రమేష్, పర్వతం సంధ్యారాణిలు జిల్లాలోని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ..... రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖలో దీర్ఘ కాలంగా అపరికృతంగా నున్న విద్యారంగ ఉపాధ్యా సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నాలో జిల్లా మండల పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న




పంతుళ్లతోపాటు, కెజివిబి, మోడల్ ,గురుకుల, గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు,సిఆర్‌పిలు, ఎల్‌డిఐలు, ఎంఐఎస్ కోఆర్డీనేటర్లు, సర్వశిక్షణ అభియాన్ సిబ్బంది, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ సంఘం సభ్యులు హరిప్రసాద్, బ్రహ్మచారి, పరంజ్యోతి, తిరుమలేష్, శ్రీనివాస్, దేవారాజ్, శ్రీనివాసరావు, సాయికుమార్, నాగిరెడ్డి, విజేందర్‌రెడ్డి, రజని, శ్రీదేవి, కళావతి, రేణుకా, సతీష్, ప్రభాకర్, లలితా, సువర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**హుజూర్‌నగర్,ఆగస్టు9,(మనంన్యూస్):** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ దొంగరి మంగమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే అందిస్తున్నారని, బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఏకరూప దస్తులు, ఇంగ్లీష్‌మీడియం, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువులలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లెల ఉదయశ్రీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి ప్రభాకర్, దీనారాణి,



వసంతరావు, ఉపేందర్, శేషగిరి, అన్వేష్, రవీందర్‌రెడ్డి,అశోక్‌కుమార్,జానీబేగం, మున్నీబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

**నడిగుడెం ఆగస్టు 09 మనం న్యూస్:** ప్రమాదవ శాత్తు ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వల్లాభపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పల్లా రవీందర్‌రెడ్డి ఖమ్మం జిల్లా రాజాపేట రెవెన్యూ పరిధిలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో దున్నుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఫల్టీ కొట్టడంతో రవీంధర్‌రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.



# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**తిరుమలగిరి ఆగస్టు 09 మనం న్యూస్:** రేషన్ డీలర్ల కమీషన్ పెంపుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చిత్ర పటానికి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో డీలర్స్ అసోసియేషన్ బుధవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ఉప్పలయ్య, సత్తయ్య, మంజుల, అండాళ్లు, తదితరులు పాల్గొన్నారు.సూర్యాపేట పట్టణంలోని 43వ వార్డులోని రేషన్ దుకాణం నందు డీలర్లకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిపి క్వింటాకు రూ. 140 కమీషన్ పెంచడం హర్షనీయమని, ఈ పెంచిన కమీషన్ సెప్టెంబర్ నుండి అమలు కానున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో రేషన్ డీలర్లంతా కలిసి బుధవారం సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చక్రహరి రాజు, మోయినొద్దిన్, వీరేందర్, రంగనాయకమ్మ, గాలి కృష్ణయ్య, నాగయ్య, సూజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గృహ లక్ష్మీ పథకం ధరఖాస్తు గడువు పొడిగించాలి



**నడిగుడెం ఆగస్టు 09 మనం న్యూస్:** గృహ లక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరీ సుధీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో మంది ఆతృతగా ఎదురుచుస్తున్న సొంతింటి కల కోసం ధరఖాస్తు చేసుకునే ఈ పథకం మరిన్ని రోజులు పొడిగించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, అంతేకాకుండా గ్రామాలు వదిలి కొంతమంది పట్టణాలకు వలస పోయారని దీంతో ప్రజలు ధరఖాస్తు చేసుకునే క్రమంలో భాగంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నెలాఖరువరకు స్వీకరించేలా చూడాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గృహలక్ష్మీ పథకం ధరఖాస్తులు స్వీకరణ

**తుంగతుర్తి ఆగస్టు 09 మనం న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహ లక్ష్మి పథకానికి నేటి నుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డిటి హరిచ్ఛంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ గ్రామాల, మండల ప్రజలు ప్రభుత్వం సూచించిన గడువులోగా ధరఖాస్తులు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలని దీనికి సంబంధించి నాలుగు కౌంటర్‌లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# సెమినార్‌ను జయప్రదం చేయాలి




**సూర్యాపేట టౌన్ 09 మనం న్యూస్:** ఈ నెల 12న పట్టణంలో నిర్వహించే ఉమ్మడి పౌరస్మృతి- మణిపూర్ పరిణామాలు, బిజెపి ప్రభుత్వ విధానాలు అనే అంశంపై సెమినార్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే పాలసీ, ఒకే మతం అంటున్న కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివక్ష, ఉన్మాదంతో కుట్రలు చేస్తుందని అన్నారు. సోదర భావంతో ఉన్న ప్రజల మధ్య ఉమ్మడి పౌరస్మృతి అంటు చిచ్చులు పెడుతుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఇప్పటికి అసమానతలు అంతరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదగిరి, మట్టిపెల్లి సైదులు, కోటగోపి, రాంబాబు, సైదమ్మ, రజిత, మేనక తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువును పొడిగించాలి

**– పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్**

**భువనగిరి, ఆగస్టు 9 (మనం న్యూస్):** ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకానికి సంబంధించి దరఖాస్తులకు కేవలం మూడు రోజుల సమయాన్ని ఇవ్వడాన్ని నిరసిస్తూ బుధవారం భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలియజేసి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గృహలక్ష్మి దరఖాస్తులకు కనీసం 20 రోజుల సమయం కేటాయించాలని, ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు మొదలగు వాటి వల్ల మూడు రోజుల సమయం ఎలా సరిపోతుందని, సంక్షేమ పథకాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని తెలపడం జరిగింది. ఇల్లు లేని పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ఇప్పటివరకు కూడా ఇవ్వలేదని, బీసీ చేతివృత్తిదారులకు అర్హులుగా ఉన్న చాలామంది కూడా అతి తక్కువ సమయం ఇవ్వడం వల్ల చాలామంది దరఖాస్తు చేసుకోలేకపోయారని, ఈ పథకం కూడా అదేవిధంగా కాకుండా, నియోజకవర్గానికి మూడు వేల యూనిట్లు కాకుండా, స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే విధంగా ఈపథకాన్ని వర్తింపజేయాలని తెలియజేయడం జరిగింది. మద్యం షాపులపై ఇచ్చిన సమయానికన్నా ప్రజా సంక్షేమ పథకాలకు ఇచ్చే సమయం పై చిత్తశుద్ధి లేనటువంటి ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసే సమయం ఆసన్నమైందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్



కుక్కదువు సోమయ్య, సీనియర్ నాయకులు దొనకొండ రాములు, నక్కల ఆదినారాయణ, పోకల యాదగిరి, మాజీ కౌన్సిలర్ తాడూరి నరసింహ, మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ముల్తానిషా, పసుపులేటి సంతోష్, ఎండి యాకూబ్ పాషా, బండి శంకర్, భరత్, జహంగీర్, శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీకి 50 ఏళ్లు అధికారం ఇస్తే ఏం చేశారు

**–లేనిపోని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి అలవాటే**
**– కెసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వ పరం చేయడం హర్షణీయం**
**–శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్గొండ –ఆగస్టు 9 (మనం ప్రతినిధి ) :** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల తోపాటు ప్రజలకు అవసరమయ్యే పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా నిలిపిన ఘనత కెసిఆర్కే దక్కిందని శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 50ఏళ్ల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ నేతలు తెలంగాణ అభివృద్ధికి ఏం చేశారని..? మళ్లీ ఒక్క చాన్స్ అని అడుగుతున్నారిని ప్రశ్నించారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వడం ఆలస్యం చేయడం వల్ల వేలాది మంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారన్నారు. అందుకే తెలంగాణ సమాజం కాంగ్రెస్ ని నమ్మలేదన్నారు. ఇక మీదట కూడా నమ్మరన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అ న ్ ఎ ్ ా న ం తో మాట్లాడుతున్నాడని, నిర్లజ్జగా, అడ్డగోలుగా ఆరోపణలు చేయడం రేవంత్ కు పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్ పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం సరికాదని, ప్రతిపక్షాల భాష ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని,. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావాలన్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలవి పగటి కలలుగానే మిగిలి పోతారన్నారు. మాకు అందరికి కేసీఆర్ స్ఫూర్తి అని, కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో నే ఉద్యమంలో పాల్గొన్నామన్నారు. శాసన సభ, శాసన మండలి సమావేశాలు నాలుగు రోజుల పాటు జరిగాయని, సభలో వివిధ బిల్లులను పాస్ చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో



విలీనం చేయడం హర్షణీయమన్నారు. ఉభయ సభలో ఆమోదించి ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఆర్టీసీని ప్రభుత్వం లో కలిపారన్నారు. కేంద్రం తెలంగాణకు ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. తెలంగాణ అభివృద్ధిపై విషం చిమ్మారన్నారు. తెలంగాణలో ఓట్లడిగే హక్కు బీజేపీ పార్టీకి లేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ పై ప్రేమ లేదని, ఆయనదంతా కపట ప్రేమ మాత్రమేనన్నారు.

# ప్రియా (రెయిన్) సిమెంట్స్ దగ్గర గ్రామ పంచాయతీ సర్పంచులు నిరసన

**– సివఎస్ఆర్ నిధుల విషయంలో బిల్లులు ఇవ్వక ఆవేదన – స్పందించని యాజమాన్యం**

**మేళ్లచెరువు, ఆగస్టు 9, (మనం న్యూస్ ):** మధ్యాహ్నం 12 గంటల నుండి పరిశ్రమలోకి ఎటువంటి రాకపోకలు లేకుండా గేటు వద్ద గ్రామపంచాయతీ సర్పంచులు టాక్టర్లను అడ్డుగా పెట్టారు. రేవురు,రామాపురం. కప్పలకుంట సర్పంచ్లు రెయిన్ సిమెంట్స్ ముట్టడి గత నాలుగు సంవత్సరాలుగా ఫ్యాక్టరీ కి సంబంధించిన సి ఎస్ ఆర్ పండు ఇయ్యకపోగా పండు కోసం పోతే పరిశ్రమ పి ఆర్ డిపార్ట్మెంట్ చెందిన అంజయ్య ను పలుమార్లు ఆయనతో సంప్రదింపులు జరిపిన ఎటువంటి ఫలితం లేకపోగా ఆయన దగ్గరకు ఈరోజు మేము పొగ సర్పంచులు మనీ కూడా చూడకుండా అసభ్యకరంగా అవమానకరంగా మాట్లాడారు అని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా గట్టిగా మాట్లాడితే మా కంపెనీ నుంచి హాస్పటల్ నిర్మించాము అని చెప్తున్నారు. ఆ హాస్పటల్లో ఒక తలకాయ నొప్పి కడుపునొప్పికి టాబ్లెట్ రాసిచ్చి పంపిస్తున్నారు ఇక వేరేది ఏమైనా వస్తే మా దగ్గర కాదు అంటూ కోదాడ కు లేక జగ్గయ్యపేటకు వెళ్ళండి అని సలహా చెప్తున్నారు తప్ప ఈ హాస్పిటల్ లో ప్రజలకు ఉపయోగపడే ఎటువంటి సౌకర్యాలు లేవు. అంతేకాకుండా ఊర్లో వాటర్ ఇబ్బంది ఉన్నప్పుడు వాటర్ కోసం వాటర్ ట్యాంకులు పంపిస్తే మా బోర్ లో నీళ్లు లేవు అని యజమానివారు చెప్పుకొస్తున్నారు. మాకు ఏదైనా హామీ పత్రం అందజేస్తేనే ఈ నిరసనను ఆపుతాము లేనియెడల ఎన్ని రోజులైనా ఈ నిరసనలను కొనసాగిస్తాం. వారు నిధులు ఇవ్వనప్పుడు ఈ ఫ్యాక్టరీ మా దగ్గర ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం రేవూరు కప్పలకొండ తండా గ్రామ పంచాయతీల సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లోపపోషణకు గురైనా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు

**–ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి**





**అడవిదేవులపల్లి, ఆగస్టు 9, (మనం న్యూస్ ):** లోప పోషణకు గురైన పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందిచే ఆరోగ్య పరిక్షలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాతూ అంగన్వాడీ కేంద్రంలో నమోదైనటువంటి ఐదు సంవత్సరాల పిల్లల కు వయస్సు తగ్గ బరువు, ఎత్తు లను చుసి వారిలో లోపపోషణకు గురైన పిల్లలను గుర్తించామని అన్నారు. వారిని మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు తీసుకెల్లి డాక్టర్ నిపున్ చేత ఆరోగ్యపరీక్షలు చేపించి పిల్లలకు సిరప్ లు మందులు ఇప్పించామని తెలిపారు. లోప పోషణకు గురి అయిన పిల్లలకు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చేటువంటి ఆరోగ్యలక్ష్మి భోజనం తోపాటు పాలు గుడ్డు మరియు బాలామృతం ప్లస్ పిల్లలకు అదనంగా ఇవ్వడం జరుగుతుందని కావున ప్రతిరోజు పిల్లల తల్లులు కేంద్రానికి వెళ్లి తమ పిల్లలకు ఈ మినీ భోజనాన్ని తినిపించాలని కోరినారు. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి పిల్లల బరువు తీయాలని అంగన్వాడీ టీచర్లకు, తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రమాదేవి ,మణెమ్మ భూలక్ష్మి మాధవి వినోజా పార్వతి మరియు తల్లులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**(మొదటీ పేజీ తరువాయి)**

గ్రామ పంచాయితీ భవనాలు మంజూరు అయ్యాయని, వీటిలో 70 గ్రామ పంచాయితీ భవనాల పనులు జరుగుతున్నాయని, వీటిలో 6 భవనాలు పూర్తి అయ్యాయని, మిగతా భవనాల పనులు త్వరితగతిన పూర్తి కావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జిల్లాలో పత్రి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలో 750 మొక్కలు చొప్పున నాటే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గుంతలు తీయించి పెద్ద మొక్కలు నాటాలని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వైకుంఠధామాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని, అలాగే ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ క్రింద జిల్లాలో 20 గ్రామ పంచాయితీలలో మూడవ పార్టీ వెరిఫికేషన్ పూర్తి అయ్యిందని, టీమ్ సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. గోబర్ దాన్ యూనిట్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో నిర్వహిస్తున్నామని, ఇక్కడే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజిమెంట్ యూనిట్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాల క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ ఇఇ శంకరయ్య, ఇఇ వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మీ, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణం బాలాజీ నగర్ లో 32 కోట్ల 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,ఆగష్టు 09మనం న్యూస్:** పేదలు ఆత్మ గౌరవంగా బ్రతికెందుకు సీఎం కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకం తీసుకురావడం జరిగిందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.బుధవారం కోదాడ పట్టణం బాలాజీ నగర్ లో 32 కోట్ల 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 560 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అందించాలని లక్ష్యంతో నిర్మించారని ఆయన అన్నారు.పేదలు ఆత్మగౌరవం తో జీవించడానికి మన డబుల్ బెడ్ రూం ఇండ్లు అని ఆయన తెలిపారు.అభివృద్ధి-ప్రజా సంక్షేమం ప్రభుత్వానికి రెండు కండ్లు అని ఆయన అన్నారు.గత ప్రభుత్వాలు,ఇరుకు గదులు,ఇబ్బందులతో కూడిన నిధులు,అతి తక్కువ వ్యయంతో అరకొర వసతులతో ఇచ్చిన ఇండ్లు కాకుండా,సిఎం కెసిఆర్ తెలంగాణలోని నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వమే సొంతంగా నిర్మించి,లబ్ధిదారులకు అప్పగిస్తున్నదని ఆయన అన్నారు.ఇలా ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదని ఆయన చెప్పారు.ప్రభుత్వం నిరుపేదల పక్షపాతిగా పని చేస్తుంది అని ఆయన తెలిపారు.అభివృద్ధి-సంక్షేమాలే రెండు కండ్లుగా కెసిఆర్ పాలన సాగిస్తున్నారని అని అన్నారు.పేదలు ఆత్మ గౌరవంగా బ్రతికెందుకు సీఎం కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకం అమలు చేయడం జరుగుతుంది అని ఆయన గుర్తు చేశారు.నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ దక్కలన్నదే సీఎం కేసీఆర్ ఆలోచన అని ఆయన అన్నారు.సొంత స్థలం ఉన్న పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి రూ.3లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.డబల్ బెడ్ రూమ్ ఎంపికలో పారదర్శక పాటిస్తూ ఎంపిక చేసామని ఆయన తెలిపారు.ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూస్తామని ఆయన అన్నారు.గత కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన అన్నారు.కొంతమందికి ఇండ్లు కట్టలేదు బిల్లులు ఎత్తారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇల్లను పంపిణీ



చేసిందని తెలిపారు.కోదాడ పట్టణం అందిస్తున్న ఒక్కొక్క ఇల్లు ఖరీదు 30 లక్షలు ఉంటుందని ఆయన అన్నారు.పేదలందరూ ఆత్మగౌరవంతో బతకాలని ఎంతో సహాయతమైన నిర్ణయంతో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి,బిఆర్ఎస్ ప్రభుత్వానికి, మీ బిడ్డగా నాకు నిండు ఆశీర్వాదం అందించాలని కోరారు.మాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, అన్నిస్థాయిల అధికారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు,ఇన్చార్జులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించిన మండల అధ్యక్షుడు సూరిగి నరసింహ గౌడ్



**మునుగోడు ఆగష్టు 09(మనం న్యూస్):** మండల కేంద్రంలో ప్రజా చైతన్య యాత్రను మండలాధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్రకు బయలుదేరిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇంచార్జ్ శ్రీ చెల్లమల్ల కృష్ణారెడ్డికీ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సూరిగి నరసింహ గౌడ్ పాల్వాయి చెన్నారెడ్డి ఎంపీటీసీ బిమనపల్లి సైదులు. పట్టణ అధ్యక్షుడు యసరని దినేష్ మేక ప్రదీప్ రెడ్డి బొమ్మాగొని అనిల్ ముచ్చ పోతుల నరసింహ కుంభం చెన్నారెడ్డి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపాధ్యక్షులు యూత్ ప్రెసిడెంట్ నక్క వెంకన్న టౌన్ అధ్యక్షుడు పాలకూర మహేష్ సూర్య ప్రకాష్ గౌడ్ పగిళ్ల శ్రీనివాస్ బొబ్బిలి నరసింహ చెన్న కృష్ణయ్య దొట్టి వెంకటేశ్వర్లు రాములు గౌడ్ మధు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నకిరేకల్, ఆగస్టు 09,(మనం న్యూస్):** నకిరేకల్ మండల కేంద్రంలో ఈరోజు యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో 63వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేదాసు శ్రీధర్ మరియు నలగపాటి ప్రసన్నరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కేతపల్లి,నకిరేకల్,కట్టంగూర్, నార్కట్పల్లి,చిట్యాల రామన్నపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,టౌన్ పార్టీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



**గుండాల,** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కొత్తోజు సత్యనారాయణ కుత్తోజు వెంకట రామాచార్యులు తన తండ్రి జ్ఞాపకార్థం బుధవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరి వర్ధన్ కు మైక్ సెట్ ను బహూకరించారు ఈ కార్యక్రమంలో అన్నపర్తి బిక్షం పాల్గొన్నారు.

# తమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం: ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య

**మునుగోడు ఆగష్టు 09 (మనం న్యూస్) :** గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికి ఎస్ డి ఎఫ్ 20 లక్షల నిధులను కేటాయించింది. గ్రామ ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య ఆధ్వర్యంలో గ్రామంలో సిసి రోడ్లు, మట్టి రోడ్లకు మరమ్మతులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మనంతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతిక్షణం పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధికి సహకరించిన శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ కర్నాటీ స్వామి, మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 10 లక్షల నిధులను, గ్రామపంచాయతీ భవనానికి కేటాయించారు. సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు, చొరవ తీసుకొని



త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.

# యునైటెడ్ పాస్టర్స్ ర్యాలీలో పాల్గొన్నా వేదస్ శ్రీధర్

**కేతేపల్లి, ఆగస్టు 09,(మనం న్యూస్):** కేతేపల్లి మండల కేంద్రంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కేతేపల్లి మండల ఆధ్వర్యంలో శాంతి ప్రదర్శన ర్యాలీ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై మరియు మహిళలపై జరుగుతున్న దాడులు మరియు మరణకాండకు నిరసనగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాస్ శ్రీధర్.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, కట్టంగూర్ టౌన్ ప్రెసిడెంట్ చెరుకు యాదగిరి,రామన్నపేట మాజీ మండలాధ్యక్షుడు శరత్ చంద్ర, కేతపల్లి మండలం




మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంగమ్మ,సాత్విక్ ఆనంద్ మహేష్ మరియు క్రైస్తవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత



**గుండాల,** మండలంలోని మాసానుపల్లి గ్రామానికి చెందిన పాలడుగు యాదమ్మ కిడ్నీ సంబంధిత వ్యాధితో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారి కుటుంబ సభ్యులకు బుధవారం రోజున ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అట్ల రంజిత్ రెడ్డి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గోపాల్ దాస్ స్వామి చంద్రగిరి చిన్న యాదగిరి పాలడుగు ఎల్లేష్ నరసింహ దేవా తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి ఆర్థిక సహకారం

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 9 (మనం న్యూస్):** గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కమ్మంపాటి చంద్రయ్య చిత్ర పటానికి ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సహాయంగా 5000 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కోరే వెంకన్న, నాయకులు కోరే భిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, నాతి రాజు, రంగ సత్యనారాయణ, ఎండీ అజీమ్, ఎలిమినేటి ఎలెందర్, మజ్జిగ రాంబాబు, మాద సత్తయ్య, కొండపల్లి అబ్బసాయిలు, సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, బూడిది శేఖర్, మాద రాంబాబు, మజ్జిగ మల్లయ్య, యాస వెంకట్ రెడ్డి, తవిటి లక్ష్మి వెంకటేశ్వర్లు, యాస సురేందర్ రెడ్డి, రంగ పరశురాం, కదిరే నవీన్, పంజాల రాజు, తవిటి రాజు, లోడి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న దైద రవీందర్



**నకిరేకల్, ఆగస్టు 09,(మనం న్యూస్):** ఈ రోజు యూత్ కాంగ్రెస్ 63 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిది కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలి అని పిలుపు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి,%చీూఖ×% నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అల్లి అంజన్ కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు రియాజ్ ఖాన్, యం.డి యూసుఫ్,టిపిసిసి సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ అబ్దుల్ మజీద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండారు ఆనంద్,యర్కల లక్ష్మణ్ గౌడ్ యశ్వంత్,సతీష్,యాదగరి, రాజు,రమేష్,విజయ్,రవి, సైదులు,గణేష్,ప్రశాంత్, ప్రవీణ్ యూత్ నాయకులు శివాజీ, నరేష్,మహేష్,వినయ్, వేణు,శివ,గణ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ద్వారా గీత కార్మికులకు రుణాలు ఇవ్వాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 9 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం తుక్కాపూర్ గ్రామంలో గీత పనివారాల సంఘం సభ్యులు ఎరుకల ముత్తయ్య గౌడ్ దశదిన కర్మ లో యాదాద్రి భువనగిరి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని ముత్తయ్య చిత్రపటానికి పూలమాలు వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గీత సహకార సంఘాలకు సొసైటీకి ప్రతి సొసైటీ కి 10 ఎకరాల భూమిని కేటాయించాలని, గీత కార్మికుడుగా గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సాధారణ మరణానికి కూడా ఐదు లక్షల బీమా వర్తింపజేయాలని, గీత పనివారలకు ఐదువేల వృత్తి పెన్షన్ ఇవ్వాలని, నందనంలో నిర్మించే గీత పరిశ్రమకు బొమ్మగాని ధర్మ బిక్షం పేరు పెట్టాలని, గీత కార్మికులందరికీ గౌడ బంద్ ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, గీత పనివారాల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల యాదగిరి, గీత పని వారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలగోని సత్యనారాయణ, గీత పనివారల సంఘం వలిగొండ మండల అధ్యక్షుడు బత్తుల శంకరయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేష్, తుక్కాపుం గ్రామ ఉపసర్పంచ్ మారుపాక అంజయ్య, మేడబోయిన రామయ్య, రామోజు యాదగిరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చల్లమల్ల కృష్ణారెడ్డి పాదయాత్ర



**మునుగోడు ఆగష్టు 09(మనం న్యూస్) :**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో ఆయా మండలాల్లో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది టిపిసిసి నియోజకవర్గం ఇంచార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి పాదయాత్ర సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు కార్యక్రమంలో అయా మండలాల యూత్ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాల పితామహుడు

### –కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరా –దేవరకొండ ఎమ్మెల్యే కుమార్

**చింతపల్లి ఆగస్టు 9 (మనం న్యూస్):** కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 140మందికి రూ. 1.40కోట్లు కల్యాణ లక్ష్మీ చెక్కులను,చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని అని ఆయన అన్నారు.కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని...దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 /- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సర్కార్ మాత్రమే అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు.ఈ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ కే దక్కుతున్నదన్నారు. నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్,చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,దళిత బంధు జిల్లా సభ్యులు మాస భాస్కర్,వింజమూరి రవి,ఎంపీటీసీ స్వతాకుంభం శ్రీశైలం,దండెకార్ లలితమోహన్,ఉడత అక్రమ్ యాదవ్,కొండూరు శ్రీనివాస్,పోగాకు శ్రీశేలం,బాదేపల్లి పులిరాజు గౌడ్,బోడ్డుపల్లి కృష్ణ,శిమర్ల శ్రీను, పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



హాస్పిటల్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఆరు నెలల పిల్లలకు విటమిన్ ఏ, మిజిల్స్ టీకాలను వేయడం, అదేవిధంగా ఈటీకాలను ఎప్పుడు ఏ సమయంలో వేయించాలి, బాలింతలకు తల్లిపాల యొక్క విలువలను, పోషకాహారం యొక్క విశిష్టతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హాస్పిటల్ కు చెకప్ కోసం వచ్చిన బాలింతలకు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హిల్ కాలని,పైలాన్ కాలనీకి చెందిన అంగన్వాడీ సూపర్వైజర్స్ వెంకయ్యమ్మ, గౌసియా బేగం,హెల్త్ అసిస్టెంట్ గంగాభవాని హిల్ కాలనీ, పైలాన్ కాలనీ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేటలో నేరుగా వెదజల్లే పద్ధతిలో వరి సాగు క్షేత్ర పరిశీలన



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 9 (మనం న్యూస్):** పి జె టి ఎస్ ఏ యు యూనివర్సిటీకి చెందిన రాజేంద్రనగర్ అగ్రికల్చర్ కాలేజీకి చెందిన విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రహీంఖాన్ పేటలో కొత్త పురుషోత్తం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వెదజల్లే పద్ధతిలో వరి సాగును బుధవారం రోజున క్షేత్ర పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ద్వారా వెదజల్లే పద్ధతిలో వరి సాగు ఎలా చేస్తున్నారో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఒక ఎకరాకు పది నుండి 12 కేజీల విత్తనాలు అవసరం అవుతాయని, కూలీల ఖర్చును అధిగమించ వచ్చునని, ఒక ఎకరాకు సుమారు 8 వేల రూపాయలు నాటు పెట్టే విధానం కంటే తక్కువ చేయవచ్చునని, 20 రోజుల ముందుగా దిగుబడి వచ్చునని, ఒక ఎకరాకు సుమారు 27 నుండి 30 క్వింటాల వరి దిగుబడి సాధిస్తున్నారని తెలిపారు. ఈ 19 ఎకరాలలో 14 ఎకరాల వరకు పూర్తిగా వెదజల్లే విధానంలో సాగు చేస్తానని రైతు తెలిపారు. పంటలతో పాటు పశు వులు ఉంటేనే వ్యవసాయం బాగుంటుందని, పాడిపశువులు ఉంటేనే రైతుకు కొంత రసాయన ఎరువులు తగ్గించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి వేణు, విద్యార్థినులు సాయి ప్రియ, ప్రణీత, జాహ్నవి, స్వప్న, నఫియా తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మికి తప్పని తిప్పలు

### -మీసేవ కేంద్రాల వద్ద జనం పడిగాపులు




**చండూరు:ఆగస్టు 9 (మనం న్యూస్ ) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి గృహలక్ష్మి పథకం ఆన్లైన్ అప్లికేషన్లకు ప్రభుత్వం మూడు రోజులే గడువు ఇవ్వడంతో చండూరు మండల కేంద్రంలోని మీసేవ కేంద్రం వద్ద ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. చండూరు మండల పరిధిలో 23 గ్రామ పంచాయతీలు ఉండటంతో ఒకసారిగా ఆన్లైన్ అప్లికేషన్లకు భారీ ఎత్తున తరలివచ్చారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అలానే క్యూ లైన్ లో వేచి ఉంటున్నారు. అంతేకాకుండా మీసేవ కేంద్ర యజమానులు క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు నమోదుకు తీసుకోవాల్సిన కనీస రుసుము 50o5రో100 రూపాయలు కాగా 50 రూపాయలు అదనంగా తీసుకోవడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. కనుక ప్రభుత్వం ఇప్పటికైనా గృహలక్ష్మి పథకానికి గడువు పొడిగించాలని ఆయా గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రేస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మర్రిగూడ,ఆగస్టు 09,మనం న్యూస్:**

మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోపంతంగి సుధాకర్, ఇబ్రహీం, సాయికుమార్, కర్నాటి నాగార్జున్, కందికంటి శేఖర్, దేవేందర్, ధర్మ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

## -ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ నాయక్



**అడవిదేవులపల్లి,ఆగస్టు 9, (మనం న్యూస్ ):**ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కావున విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివే విధముగా ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలనీ మొల్కచర్ల ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వెంకట్రామ్ నాయక్ కోరారు. బుధవారం మండల పరిధిలోని మొలక చర్ల గ్రామపంచాయతీ ప్రాథమికోన్నత పాఠశాల యందు ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వంచే ఉచితంగా ఇవ్వబడిన రెండు జతల ఏకరూప దుస్తులను ఆయన చేతుల మీదుగాపాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు అందజేసినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడిత్యా వెంకట్రామ్ నాయక్ మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రెండు జతల ఉచిత నాణ్యమైన ఏక రూప దుస్తులతో పాటు నోటు పుస్తకాలు మరియు పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు మధ్యాహ్నం పూట రుచికరమైన భోజనంతోపాటు వారానికి మూడు రోజులు ఉడకబెట్టిన గుడ్డు మరియు మిగతా మూడు రోజులు రాగి జావా అందజేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారికి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడలు, యోగా, సంస్కృతిక కార్యక్రమాలు, ఎక్సర్సైజులు కూడా చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రమాదేవి, విజయలక్ష్మి, లక్ష్మీప్రసన్న, కృష్ణయ్య, వీరేష్,సునీత,ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి పుట్టినరోజు వేడుకలు



**చండూరు -ఆగస్టు 9 (మనం న్యూస్):** బుధవారం రోజు చండూరు మండల కేంద్రం చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మునుగోడు ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి 53వ పుట్టినరోజు వేడుకలు చండూరు మండలంలో బిజెపి పార్టీ నాయకులు సీనియర్లు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించడం జరిగింది .కోమటిరెడ్డి లక్ష్మీ గారి పేరు మీద కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత- వెంకన్న, మల్లేష్, పల్లె వెంకన్న కోరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు, అనంత చంద్రశేఖర్ గౌడ్, అనంతగిరిధర్ -మంగమ్మ గుంటి వెంకటేశం, కొత్తపాటి సతీష్, అన్నపర్తి యాదగిరి, గంట సత్తయ్య, ఇరిగి వెంకటేశం, బోడ వెంకటేశం, కోఆప్షన్ సభ్యులు సంకోజు బ్రహ్మం, కట్ట బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎం లు బతుకమ్మలతో నిరసన



**నల్గొండ- ఆగస్టు 9 (మనం న్యూస్) :** రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈరోజు నల్గొండ డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు బతుకమ్మలు ఆడి నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డిలి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం విచారకరమని అన్నారు. రెండవ %ూచీవీ% ల బాధలు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకొని వెంటనే వారిని పర్మనెంట్ చేయాలని దేవేందర్ రెడ్డి కోరారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఏఎన్ఎం ల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. చేసే పని ఒకే విధానమైనప్పుడు వేతనాల వ్యత్యాసం ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కానీ రెండవ ఏఎన్ఎంలకు అది అమలుకావటం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే వారికి వచ్చే జీతం ఏమాత్రం సరిపోవట్లేదు అని అన్నారు రాష్ట్రంలో దాదాపు 4,000 మంది పనిచేస్తున్నారు వారందరినీ పర్మినెంట్ చేయకుండా మళ్లీ కొత్త నోటిఫికేషన్ వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2018 నోటిఫికేషన్30 శాతం వెయిటేజ్ ఇచ్చిన ప్రభుత్వం 2023 నోటిఫికేషన్లు 20 శాతం ఇచ్చి ఏఎన్ఎంలకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు వయసు అనుభవం పెరుగుతుంటే వెయిటేజ్ పెరగాలి తప్ప తగ్గడం ఏంటని అన్నారు. 50 ఏళ్ల వయస్సులో పోటీ పడి ఎగ్జామ్ ఎలా రాస్తారని ఆవేదన వ్యక్తంచేశారు.మళ్ళీ ఎగ్జామ్ రాస్తే మెరిట్ ప్రకారం ఉద్యోగాలు ఇస్తామనీ చెప్పడం న్యాయం కాదని తక్షణమే ప్రస్తుతం పని చేస్తున్నా %ఖఎ% లను రెగ్యులర్ చేయాలని దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కొరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు లిసరళ,బి నాగమణి ,వసంత, వి ఉమారాణి, %% శోభా రాణీ ,జే లలిత, సులోచన,పద్మ,ఎం పార్వతి, జీ పుష్ప, %ఎష్ట్ర% చంద్రకళ, అండమ్మ, గీత,%ఎష్ట్ర% అండాలు, టి మంజుల,సరిత,కే సాలమ్మ, కే అండమ్మ, డివిజన్ కార్యదర్శి వి లెనిన్ పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చింతపల్లి ఆగస్టు 9( మనం న్యూస్):** యువజన కాంగ్రెస్ ఆవిర్భావన దినోత్సవ సందర్భంగా చింతపల్లి మండలం గోడుకొండ్ల వేంకటేశ్వరనగర (మాల్)లో కాంగ్రెస్ పార్టీ జెండా బుదవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్ గారు. మాజీ మండల పార్టి అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్ గారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూరే లక్ష్మణ్ మరియు కాంగ్రెస్ పార్టి సినీయర్ నాయకులు రామిని నగేష్ మద్దెల కృష్ణా, గోడుకొండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు ఎండీ. ఖలీల్ , ఉపాధ్యక్షుడు మొగుతల మహేష్ , బీసీ సెల్ అధ్యక్షులు ముడీగ మల్లేష్ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు ఏలూరు శివ యూత్ కాంగ్రెస్ నాయకులు మునుకుంట్ల శేఖర్ గౌడ్ మరియు పాలకూర్ల రాజు గౌడ్ నాయకులు అర్కపల్లి మణి మరియు కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు పాలకూర్ల కృష్ణ కడారి జంగయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకంటి శివ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం



**తిరుమలగిరి ఆగస్టు 09 మనం న్యూస్:** మండలంలోని స్వాతంత్ర్య సమరయోధులు, కుటుంబాలను బాజాపా ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మ ాట్లా డ ుత ూ....ఆనాడ ు స్వాతంత్ర్యం కొసం పోరాడి కుటుంబాల నుండి వారి భార్యలు ఈరేంటి మల్లయ్య ఎలమంచమ్మ, యాదగిరి సక్కుబాయమ్మ, మహేశ్వరం వెంకటమ్మను శాలువాలతో సన్మానించారు. దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన వారు నేటి యువతరానికి ఆదర్శమని కొనియడారు.

ఈ కార్యక్రమంలో తిరుమలగిరి రూరల్, పట్టణ అధ్యక్షులు బంగారురాజు, హన్మంతు, దీన్‌దయాళ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సుభాష్‌రెడ్డి, బాలకృష్ణ, సోమయ్య, మల్లేష్, శంబులింగం, చంద్రయ్య, నరేష్, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజాయుద్దనౌక గద్దర్‌కు నివాళులు

**హుజూర్‌నగర్,ఆగస్టు9,మనంన్యూస్:** ప్రఖ్యాత విప్లవోద్యమ గాయకుడు ప్రజాయుద్దనౌక గద్దర్ అకాల మరణం ప్రజాఉద్యమాలకు తీరనలి లోటుని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మహనీయుడు వాగ్గేకారుడు ప్రజల గొంతుక విప్లవోద్యమ నాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటే శ్వర్లు, జిల్లా సభ్యులు యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, పట్టన కార్యవర్గసభ్యులు సోమగాని కృష్ణ, పశ్య వెంకట్‌రెడ్డి, గుండెబోయిన వెంకన్న, గూడెపు మంగయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.



## మతిస్థిమితం లేని మహిళ దుర్మరణం



**చింతపల్లి ఆగస్టు 9 (మనం న్యూస్):** మతిస్థిమితం లేని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని కొర్ర మాన్సింగ్ తాండాకు చెందిన రామవత్ కవిత (45) ఆర్థిక ఇబ్బందులతో కొద్దిగా మనస్థాపన చెందింది. మంగళవారం ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్ళింది. మధ్యాహ్నం తండాకు ఎదురుంగా ఉన్న చెక్ డాం లో దూకింది. కొద్దిసేపటి క్రితం శవంగా కవిత మృతదేహం పైకి తేలింది. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న చింతపల్లి ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారు. మృతురాలి కుమారుడు రామావత్ బాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నేడు భువనగిరికి విచ్చేయనున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి



**భువనగిరి, ఆగస్టు 9 (మనం న్యూస్):** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి నేడు ఉదయం 10:30 గంటలకు రాయగిరి లోని సోమా రాధా కృష్ణ ఫంక్షన్ హాలులో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు రీ- అలాట్మెంట్ ఆర్డర్స్, జూనియర్ పంచాయతీ సెక్రెటరీలకు రెగ్యులరైజేషన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బలగం ఫేం నటుడు కర్తానందంకు ఘనసన్మానం

**హుజూర్‌నగర్,ఆగస్టు9,మనంన్యూస్ః** గరిడేపల్లి మండలానికి చెందిన జబర్దస్త్, బలగం సినిమా ఫేం నటుడు గండమళ్ళ కర్తానందంను బుధ వారం హుజూర్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా స్థానిక ప్రజాభవన్‌లో స్పంధన నాట్య కళామండలి, సప్తస్వర నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణబాబు, కంబాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో శాలువ, ఘజమాలతో ఘనంగ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రంగస్థల కళాకారుడిగా జబర్దస్త్ కమిడియన్‌గా, సీనిఆర్టిస్ట్‌గా తెలుగుప్రజల



హృదాయాలను దోచుకున్న గొప్పనటుడు కర్తానందం అని ప్రతికళాకారుడు అతనని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గుర్రాల వెంకటేశ్వర్లు, అంక వీరయ్య, రెమిడాల విజయ్, రామినేని కృష్ణయ్య, కుక్కడపు సైదులు, శ్రీనివాస్, ఉల్లెందుల వెంకన్న, కళాకారులు పల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన విద్యార్థి సంఘం



**పెన్‌పహాడ్ ఆగస్టు 09 మనం న్యూస్ః** ఇటివల మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న నర్సింగ్ వెంకన్న గౌడ్‌ను బుధవారం ఆర్‌విఎస్‌పి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు చామకూరి రవీందర్‌గౌడ్ ఉస్మానియ యూనివర్సిటీ జేఏసీ నాయకుడు గుండు లక్ష్మీనారా యణ, నెమ్మాది నరేష్, మల్లేష్,నాగేంద్ర చారి, శివలు శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు.

## సూపర్‌స్టార్ మహేష్ జన్మదిన వేడుకలు



**హుజూర్‌నగర్,ఆగస్టు9,మనంన్యూస్ః** ఆల్ ఇండియా సూపర్‌స్టార్ ప్రిన్స్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఇందిరా సెంటర్లో ప్రిన్స్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ కేక్‌కట్ చేసి బాణాసంచాలతో మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కస్తాల శ్రావణ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు కొండమీద నర్సింహారావు, మహేష్, ముక్తిప్, అంజయ్య, వినోద్, హుజూర్‌సింగ్, గోపి, వంశీ, రాహుల్, రాజాలు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 9 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బుధవారం రోజు పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి, ముద్ద చర్మం వ్యాధి, నట్టాల నివారణ టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమురెల్లి రామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పశు వులకు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ తుమ్మల నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ తలుపునూరి అంజయ్య గౌడ్, వార్డు మెంబర్ కోసం అంజయ్య యాదవ్, ఉపాధి హామీ ఎఫ్ఏ నోముల రవీందర్ రెడ్డి, కొమురెల్లి నరేందర్ రెడ్డి, కౌకుంట్ల కృష్ణారెడ్డి, తుమ్మల నరేందర్ రెడ్డి, కోస్న సోమయ్య, నోముల సాయి రెడ్డి, మండల పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ గిరి, సిబ్బంది జెవివో ఎండి వసీముద్దీన్, ఎల్ ఎస్ ఏ రవి, వి ఏ సైదులు, గోపాలమిత్రలు గణేష్, సురేష్, సురేందర్, గణేష్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి...

### - హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ బిల్లులను విడుదల చేయాలి..



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 9 (మనం న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో నిర్వహించిన సమరభేరి సైకిల్ యాత్ర ఐదవ రోజు ఆత్మకూర్ చేరుకున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉదేశించి జిల్లా అధ్యక్షు,కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, వనం రాజు మాట్లాడుతూ ఆత్మకూర్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు జూనియర్ కళాశాల లేక విద్యార్థులు విద్యానభ్యసించడానికి దూర ప్రాంతాలకు పోయెటువంటి పరిస్థితి ఉందని అదే విధంగా విద్యార్థులకు అనుగుణంగా బస్ సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పదేపదే డియం దృష్టికి తీసుకుపోయిన కూడా కనీస స్పందన లేకుండా పోయింది అని ధ్వజం ఎత్తారు. వెంటనే సమస్యలు పరిష్కారం చేయకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమరభేరి సైకిల్ యాత్ర టీం సభ్యులు మేబోయిన మమత, వేముల నాగరాజు, లవుడియా రాజు, చింతల శివ, సాయి, బుగ్గ ఉదయ్, పుట్టాల ఉదయ్, పెరిక రాకేష్, అక్షష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మహా ధర్నాకు పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి, ఆగస్టు09(మనం న్యూస్)ః** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో ర్యాలీలు, సెప్టెంబర్1న హైదరాబాద్ ఇందిరాపార్కుల వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా యూపీఎస్సీసి జిల్లా నాయకులు ఎస్ సోమయ్య ఆనంద బాస్కర్‌లు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుఉ నియామకాలు చేపట్టాలని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఆవ్యవస్థను రద్దు చేయాలి, పీఆర్సి కమిటీ వేసి జూలై 1నుండి అయ్యారు మంజూరు ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు నియమకాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి, సీఎం హామీ మేరకు 5571 టీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలని 2020 నూతన విద్యావిదానాన్ని రద్దు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి 398 స్పెషల్ టీచర్ సర్వీస్‌ను నోషల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలి ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని సత్వరమే చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు చల్లగుండ్ల సోమయ్య, చారి, వీరునాయక్, యాదయ్య, హుస్సేన్, ఖాదర్‌బాషా, ఉపేందర్, ఎల్లయ్య నాగు, నాగయ్య, మారయ్య, మహేష్, శ్రీనివాస్, వెంకటాద్రి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి జడ్పీ సీఈవో

**పెన్‌పహాడ్, ఆగస్టు09(మనం న్యూస్)ః** ప్రతి ఒక్కరు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని జిల్లా జడ్పీ సీఈఓ సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం పల్లె ప్రకృతివ నాలు క్రీడ ప్రాగణాలు మండలంలోని వివిధ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్‌రెడ్డి, ఏపీఓ రవి, ఎంపీవో నరేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

### - మోత్కూరు చేరిన ఎస్ఎఫ్ఎస్ఐ సైకిల్ యాత్ర



**మోత్కూర్, ఆగస్టు09(మనం న్యూస్)ః** మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని, పాలకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమరభేరి సైకిల్ యాత్ర బుధవారం మోత్కూరుకు చేరుకున్న సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలకు చేరుకుని పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా పెట్టడం లేదని, అన్నంలో పురుగులు ఉన్నాయని, ఉడికి ఉడకని గుడ్లు పెడుతున్నారని, కూరలు రుచిగా ఉండటం లేదని, రాగి జావ రుచిగా ఉండటం లేదని విద్యార్థులు వారి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన విద్యాబోధనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నుంచి వసూలు చేసే పరీక్ష ఫీజులను రద్దు చేయాలని, పుస్తకాల బ్యాగ్ కిట్ ఇవ్వాలని, ఉపాధ్యాయులను, స్వీపర్లు, స్కావెంజర్లు, అటెండర్లను నియమించాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రజాప్రతినిధులు హామీలిస్తున్నా నెరవేర్చడం లేదని, ఈ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడానికి వెంటనే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న విధంగా కళాశాల హాస్టల్ ను పునరుద్ధరించాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని కోరారు. సైకిల్ యాత్ర ద్వారా తాము పెట్టిన డిమాండ్లతో పాటు తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మోత్కూరు మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, సైకిల్ యాత్ర సభ్యులు మేడబోయిన మమత, వేముల నాగరాజు, లవుడియా రాజు, చింతల శివ, సాయి, బుగ్గ ఉదయ్, పుట్టాల ఉదయ్, పెరిక రాఖేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.